# వృధాగా లిఫ్టు నీరు

## - మాకు న్యాయం చేయాలని అల్లంపూర్ బైరంపల్లి రైతులు ఆవేదన

**అల్లంపూర్ మేజర్ న్యూస్:** అల్లంపూర్ జోగులాంబ లిఫ్టు నుండి రైతులకు పారిస్తున్న నేరు చాలా వృధాగా పోతున్నదని అల్లంపూర్ బైరంపల్లి రైతులకు న్యాయం చేయాలని గురువారం రోజు దాదాపు 40 మంది రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. జోగులాంబ లిఫ్టు ద్వారా 3400 ఎకరాలకు నీరు పారించాల్సిన లిఫ్టు కమిటీ ద్వారా మూడు మోటార్లను తుంగభద్రా నది నుండి రైతులకు నీరు పారిస్తున్నారని వాటి ద్వారా చాలా నీరు వృధాగా కాలువలలో పారిపోతున్నదని వృధాగా పోతున్న నీటిని రెండు గ్రామాలకు చెందిన రైతులకు పారించే విధంగా జోగులాంబ లిఫ్టు కమిటీ చర్యలు తీసుకోవాలని రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. గురువారం రోజు బైరంపల్లి గ్రామానికి వెళ్లే రహదారి యందు వృధాగా పోతున్న నీటిని రెండు గ్రామాల రైతులు పరిశీలించారు ఈ నీటిని వృధా కానీ ఇవ్వకుండా తమ పంట పొలాలను కాపాడుకోవచ్చని అలాగే బర్రెలు గొర్రెలను కూడా తాగునీరుకు అందించవచ్చని ఆవేదనను వ్యక్తం చేశారు. జోగులాంబ లిఫ్టు ద్వారా నీటిని వృధా చేయకుండా రైతులకు అందించాల్సిన నీటిని ఒకటి రెండు మోటార్ల ద్వారా నీటిని విడుదల చేయాలని వారు కోరారు. వృధాగా పోతున్న నీరు జోగులాంబ లిఫ్టు ప్రాంతానికి చేరుకోవడం లేదని ఆ నీరు లిఫ్ట్ ద్వారా సరఫరా చేసిన ప్రాంతము నుండి దాదాపు 5 కిలోమీటర్ల వరకు నీరు వృధాగా వెళుతుందని అట్టి నీటిని మళ్లీ నదిలో వృధా కానీయకుండా రైతులు వాడుకునే విధంగా జోగులాంబ లిఫ్టు కమిటీ వారు చర్యలు తీసుకోవాలని కోరారు. బైరంపల్లి అల్లంపూర్ గ్రామాల రైతులను దృష్టిలో ఉంచుకొని తక్షణమే నీటిని వృధా పారనియకుండా రెండు గ్రామాల రైతులకు పంట పొలాలకు నీరు చేరే విధంగా అలాగే గొర్రెలు బర్రెలు తాగునీటిని ఉపయోగపడే విధంగా కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలని కోరారు. పిల్ల కాలువల ద్వారా వృధాగా పోతున్న నీటిని తక్షణమే కమిటీ సభ్యులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని రెండు గ్రామాలకు చెందిన రైతులు కోరుతున్నారు. ఆరు కాలాలపాటు పంటను పండించే రైతులు నీరు అందకపోతే తమ పంట పొలాలు ఎండిపోతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రైతులు సమస్యలను పరిష్కరించే విధంగా కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ విషయమై జోగులాంబ లిఫ్టు కమిటీ చైర్మన్ విజయ్ ను వివరణ కోరగా శుక్రవారం రోజు కమిటీ సభ్యులతో చర్చించి రైతులకు ఇబ్బందులు కలవకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.





నేటి దినపత్రిక
# సూర్య
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
www.suryaa.com
17వ వసంతంలోకి
శుక్రవారం 16 ఫిబ్రవరి 2024 పేజీలు 8

# పాలమూరు టూ అయోధ్య

## - అస్తా రైలును ప్రారంభించిన బిజెపి నేతలు
## - ప్రత్యేక రైలులో బయలుదేరిన భక్తులు



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్:** ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్య శ్రీరామ దర్శనం కోసం బిజెపి ఏర్పాటు చేసిన అస్తా ప్రత్యేక రైలును గురువారం బిజెపి నాయకులు ప్రారంభించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్‌లోని బిజెపి జాతీయ ఉపాధ్యాక్షురాలు డికె అరుణ, జాతీయ కార్యవర్గ సభ్యుడు ఎపి జితేందర్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్‌లు ప్రత్యేక రైలును ప్రారంభించి అయోధ్యకు బయలుదేరిన రామ భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక రైలు మహబూబ్‌నగర్ రైల్వేస్టేషన్‌కు రాగానే బిజెపి కార్యకర్తలు జై శ్రీరామ్ అంటు నినాదాలు చేశారు. భక్తుల కోసం బిజెపి నాయకులు భోజనం ప్యాకేట్లను పంపిణి చేశారు. రామ రాజ్య స్థాపనకు ప్రతి ఒక్కొరు కృషిచేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపుని చ్చారు. అయోధ్య దర్శనం కోసం చాలా మంది భక్తులు ఆసక్తి చూపిస్తున్నందున కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి మరో రెండు ప్రత్యేక రైళ్ళు ఏర్పాటు చేసేలా కృషిచేస్తాము అన్నారు. ప్రతి కంపార్ట్‌మెంట్‌కు

మిగతా 2లో




# బంజారాల ఆరాధ్య దైవం
# సంత్ శ్రీ సద్గురు సేవాలల్ మహారాజ్

## - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్** : బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సద్గురు సేవాలల్ మహారాజ్ చూపిన సన్మార్గం ప్రతి ఒక్కరికీ ఆచరణీయం కావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు . గురువారం సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి వేడుకలను గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.వనపర్తి జిల్లాలోని నాగవరం వద్ద గిరిజన భవన్ లో ఏర్పాటు చేసిన భోగ్ భండార్ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ కు బంజారా సంఘ నాయకులు, పెద్దలు గిరిజన సాంప్రదాయ పగిడిని తలకు చుట్టి సాదరంగా ఆహ్వానించారు. సంత్ శ్రీ సద్గురు సెవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేయడమే కాకుండా అక్కడ ఏర్పాటు చేసిన భోగ్ భండార్ (యజ్ఞం ం హెూమం) కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... సంత్ సేవాలాల్ బంజారాలకు ఒక గురువుగా సన్మార్గంలో పయనించేందుకు దిశా నిర్దేశం చేశారన్నారు. అబద్ధాలు ఆడవద్దు, జీవ హింస చేయరాదు, మత్తుపానియాలు సేవించ రాదు, విద్యాబుద్ధులు నేర్చుకోవాలి, గోవులను పోషించాలి ఇలా అనేక విషయాలను హితబోధ చేశారనీ గుర్తు చేశారు. బంజారాలు సేవాలాల్ చూపిన మార్గంలో పయనించి ఉన్నత చదువులు, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలనీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ గిరిజనులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శ్రీనివాస్, గిరిజన ఉద్యోగ సంఘాల నాయకులు, గిరిజన నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ ఆదర్శపురుషుడు

## : ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**రాజాపూర్ మేజర్ న్యూస్** : బంజారాల ఆరాధ్యదైవం, ప్రకృతి ప్రేమికుడు, ఆధ్యాత్మిక గురువు, బంజారాల సంస్కృతి సంప్రదాయాల పరిరక్షకుడు, బంజారా జాతిని సన్మార్గంలో నడిపిన మహనీయుడు సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ అని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. గురువారం సేవలాల్ మహారాజ్ జయంతి వేడుకలను పురస్కరించుకుని రాజాపూర్ మండల కేంద్రంలోని సేవాలాల్ గుడి ఆవరణలో సేవలాల్ ఆలయ ఆవరణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవవలసిన అవసరం ఉందన్నారు. హింస పాపమని, మత్తు, ధూమ పానం శాపం అని హితవు పలికి బంజారాలకే కాకుండా యావత్తు ఇతర జాతికి ఆదర్శం అయ్యాడని అన్నారు. సేవాలాల్ మహరాజ్ బంజార జాతి పరువు ప్రతిష్టల కోసం అహింస సిద్ధాంతాలకు పునాది వేసి ఆచరించి చూపించిన మహనీయుడని అన్నారు. బంజారా జాతిని సన్మార్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహారాజ్ అవతరించారనీ, సేవాలాల్ మహరాజ్ బోధనల ద్వారా బంజారా జాతి పురోగమిస్తుందని ఆయన పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు కలిసిమెలిసి ఉండాలని చూచించారని అన్నారు. అనంతరం సేవాలాల్ ఆలయ ప్రాంగణం నుంచి రాజాపూర్ ముఖ్య కూడలివరకు గిరిజన నాయకులు ఆటపాటలతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన గిరిజన నాయకులు, పలు పార్టీల నాయకులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు నర్సింహ పుట్టిన రోజు వేడుకలు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు నర్సింహులు పుట్టినరోజు సందర్భంగా సీనియర్ నాయకులు బంగ్లా రవి కార్యాలయం లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు నర్సింహులు కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మైనారిటీ నాయకులు మైనోద్దీన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలకు అండగా సఖి కేంద్రం ఉంటుంది



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల పట్టణంలోని ప్రియదర్శిని మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు సఖి కేంద్రం ఆధ్వర్యంలో మహిళా అవగాహన సదస్సు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాలేజీ ప్రిన్సిపల్ సంపత్ కుమార్ మరియు సిడిపిఓ హేమలత హాజరైనారు. ఈ సందర్భంగా సీడీపీఓ హేమలత మహిళా విద్యార్థులనుఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఎన్నో రకాలుగా సమస్యలను ఎదుర్కొంటున్నారు. వాటి పరిష్కారం కోసం మరియు మహిళల రక్షణ కోసం ప్రభుత్వము ఎన్నో సహాయ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నది అందులో భాగంగానే షీ టీమ్స్ అని భరోసా సెంటర్స్ అలాగే సఖి కేంద్రం వంటి సంస్థలను ఏర్పాటు చేసి సేవల అందిస్తున్నది. అని తెలిపారు. ఇట్టి సేవలను సమాజంలోని మహిళలు విద్యార్థినీలు ఉపయోగించు కొని రక్షణ పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ కవిత, సిడబ్ల్యూసి మెంబర్ జయ భారతి, షీటీమ్స్ ఎస్ఐ శైలజ, హబ్స్ నుంచి జ్యోష్ణ, భరోసా సిబ్బంది శ్వేత, సఖి సెంటర్ కేస్ వర్కర్ స్వాతి, ఐసిపియస్ లీగల్ కౌన్సిలర్ శివ,మరియు చైల్డ్ లైన్ సభ్యులు దస్తగిరి పాల్గొన్నారు.

## పెద్దమందడి ఎంపీడీవోగా సద్గుణ



**పెద్దమందడి, మేజర్ న్యూస్:** పెద్దమందడి మండల పరిషత్ అభివృద్ధి అధికారిణిగా గురువారం సద్గుణ బాధ్యతలు చేపట్టారు. గతంలో పెద్దమందడి ఎంపీడీవోగా పని చేసిన అఫ్జలుద్దీన్ సిద్దిపేట జిల్లాకు బదిలీ కాగా ఆయన స్థానంలో నారాయణపేట జిల్లాలో ఎంపీడీవోగా పని చేసిన సద్గుణ పెద్దమందడి కి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది , ఉపాధి హామీ సిబ్బంది , పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవోకు ఘనంగా స్వాగతం పలికారు.

## రక్తదాన శిబిరం విజయవంతం



**పానగల్ (మేజర్ న్యూస్ ):** మండల పరిధిలోని కేతపల్లి గ్రామంలో పుల్వామా దాడిలో అమరులైన వీర జవాన్ల స్మరకార్థం జూపల్లి యువసేన ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం అయింది. జూపల్లి యువసేన తో పాటు నేస్తం ఫౌండేషన్, శ్రీ యూనిక్ ఫౌండేషన్లు సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని మాజీ జెడ్పిటిసి ప్రస్తుత ఎంపీటీసీ కేతపల్లి రవి పానగల్ ఎస్సై వేణుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఎస్ఐ వేణు తదితరులు శిబిరంలో రక్తదానం చేశారు, అనంతరం కేతేపల్లి రవి మాట్లాడరు, పుల్వామా దాడిలో అమరులైన వీర జవాన్ల స్మారకార్థం రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని, జూపల్లి యువసేన సభ్యులను అభినందించారు, కార్యక్రమంలో జూపల్లి యువసేన నాయకులు కేతేపల్లి విష్ణు, నరసింహారెడ్డి, చిన్న హనుమంతు, బాలు, శ్రీకాంత్, టక్కు శ్రీనివాసులు, డబ్బా వెంకటయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ బీరయ్య, ఆవుల మల్లి, ఒరే భీముడు, కుమ్మరి గోపాల్, సీతయ్య వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సేవాలల్ మహారాజ్ జయంతి వేడుకలు

**- రెండు వర్గాలుగా విడిపోయిన గిరిజన నాయకులు**

**- ఊరంచుతాండాలో బీఆరెస్, మండలకేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు**

**- ముఖ్య అతిథులుగా ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి - సేవాలాల్ సేన జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు సంజీవ్ నాయక్**



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సెవాలల్ మహారాజ్ 285వ వేడుకలు నవాబ్ పేట మండల గిరిజన నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఊరంచుతాండా లో ఏర్పాటు కార్యక్రమంలో ఎంపి మన్నే శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమాజ శ్రేయస్సు కోసం చూపించిన మార్గం అధర్మనియం ఆ మహనీయునికి జయంతి ఉత్సవాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సెలవు ప్రకటించారు అని అన్నారు. గిరిజన ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం గత బీఆరెస్ ప్రభుత్వం ప్రత్యేక గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసిన ఘనత ఉంది అని అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు లో ఏర్పాటు కార్యక్రమంలో సేవాలాల్ సేన జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు సంజీవ్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆనాటి కాలంలో సేవాలాల్ మహారాజ్ ప్రజల సంక్షేమం కోసం వారి గోడును విని వారి జీవన విధానంతో పాటు ఆర్థిక స్తోమత ఆరోగ్య పరిస్థితిని బట్టి గిరిజన ప్రజలకు ఆరాధ్య దైవంగా ఉన్నారు అని అన్నారు. పంటలను పెంచు అడవిని ప్రేమించు జంతుజాలాన్ని ఆదరించు పర సంస్కృతిని త్యజించు పంచభూతాలను ప్రేమించు అని హితం భోదిస్తూ 6 ఏళ్ళకే పశువుల కాపరిగా 9 ఏళ్ళకే బంజార బతుకుల అధ్యయన శీలి గా 15 ఏళ్ళకే అత్యంత ప్రభావశీలి"సేవాభియా" గా మారి మదమెక్కిన బ్రిటీషు మూకచే క్రిమినల్ ట్రైబ్ గా చిత్రీకరించిన తన జాతిని ఆత్మగౌరవం దిశగా చైతన్యపరుస్తూ ఆంగ్లేయుల ఆజాయిషీ లో రవాణా సాధనా చోదకులుగా ఉన్న బంజారా సోదరుల ను నాటి తెల్ల శునకాల పైకి పోరాట స్ఫూర్తితో వారిని తరుముటకు ఉసిగొల్పి నాయక్, కారొబారి, డావో, నసాబీ గా వర్గీకరించి గౌరవ ప్రదమైన పనులు అప్పగించి తమకంటూ గౌరవప్రదమైన కూడూ,గూడూ,గుడ్డ కావాలని తండాల నిర్మాణానికి ప్రోత్సహించిన దిక్సూచి బంజారాలకే కాదు ఆత్మాభిమానం ఉన్న ప్రతి బడుగు జీవుల దైవంగా ఉన్నారు అని తెలిపారు. మద్యం మాంసం చెడు వ్యసనాలకు దూరంగా ఉండేటట్లు చూసారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుశ్యంత్ రెడ్డి రామచంద్రయ్య వాసు యాదవ్ తులసి రాం నాయక్ నీల్య నాయక్ ఇరువైపులా ప్రజాప్రతినిధులు యంపీపీ అనంతయ్య జడ్పీటీసీ రవిందర్ మండల బీఆరెస్ పార్టీ అభిమన్యు రెడ్డి మండల అధ్యక్షుడు మాడెమోని నర్సిములు రాములు నాయక్ లింభ్యా నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నవాజ్ రెడ్డి హజహర్ అలీ కొల్లి నర్సింహులు బంక మల్లేష్ బంక ఆంజనేయులు శివ కుమార్ చిర్ప సత్యనారాయణ నీలకంఠ భాస్కర్ నాయక్ ప్రేమ్ కుమార్ నాయక్ రాజేష్ నాయక్ పండరీనాథ్ గోపాల్ కార్యకర్తలు అభిమానులు గిరిజన నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## నేటి నుంచి వెల్టూర్ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు



**ఉప్పునుంతల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వెల్టూర్ గ్రామంలో నెలకొన్న శ్రీ అలివేలు మంగ సమేత లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వెంకటేశ్వర స్వామి దేవస్థానం కమిటీ నిర్వాహకులు తెలిపారు నేడు ఉదయం 5.30 నిమిషములకు ధ్వజారోహణం ఉదయం 8 గంటలకు పూర్ణాభిషేకం 10 గంటలకు శేష వాహన సేవ 11.30 సూర్య వాహన సేవ రాత్రి 7 గంటలకు స్వామీ వారి ప్రత్యేక పూజలు 8గంటలకు శ్రీ వారి కళ్యాణం మహోత్సవం రాత్రి 10గంటలకు భక్త బృందం చే భజన కార్యక్రమం 17నా శనివారం వేకువజామున 5 గంటలకు రథోత్సవం రాత్రి 8 గంటలకు కుంకుమార్చన రాత్రి 9.30 గంటలకు ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు స్వామివారి కార్యక్రమంలో పాల్గొని ఈ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాల్సిందిగా ఆలయం కమిటీ సభ్యులు కోరారు కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఓబీసీ జాతీయ కోఆర్డినేటర్‌గా డాక్టర్ కేతూరి



**పానగల్ (మేజర్ న్యూస్):** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఓబీసీ జాతీయ కోఆర్డినేటర్ గా వనపర్తి జిల్లా పానగల్ మండలంలోని కేతేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు డాక్టర్ కేతూరి వెంకటేష్ మరోసారి నియమితులయ్యారు. ఇదివరకు ఇదే పదవితో పాటు తమిళనాడు ఇన్చార్జిగా డాక్టర్ కేతూరి కొనసాగుతూ వచ్చారు. రెండోసారి జాతీయ కోఆర్డినేటర్ గా నియమితులైన వెంకటేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం నుంచి రెండవసారి ఓబీసీ జాతీయ కోఆర్డినేటర్ గా నియమించినందుకు ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ లతోపాటు కొప్పుల రాజు, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి తెలంగాణ ఇంచార్జి దీపా దాస్ మున్సి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్కా లకు కృతజ్ఞతలు తెలిపారు, తనపై వచ్చిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ బలోపేతం కోసం కృషి చేస్తూ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తారని తెలిపారు.

## ఇటిక్యాల ఎంపీడీవోగ మహమ్మద్ అజార్ మొహియుద్దిన్

**ఇటిక్యాల మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం నూతన ఎంపీడీవోగా మహమ్మద్ అజార్ మోహియుద్దీన్ గురువారం బాధ్యతలు చేపట్టారు. కెటిదొడ్డి మండల ఎంపీడీవోగా పనిచేస్తూ బదిలీపై వచ్చి ఇటిక్యాల ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా శ్రేయస్సు కొరకు పని చేస్తానని ఆయన అన్నారు.

## పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ డా. విద్య పేర్కొన్నారు. మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలోని కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం ఉద్యాన కళాశాల విద్యార్థులు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం యూనిట్-2 నాలుగవ రోజులో భాగంగా వెల్టూరు గ్రామంలో స్వచ్ఛభారత్‌లో భాగంగా గ్రామంలోని వీధులలో పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ డా. విద్య మాట్లాడుతూ మన పరిసరాలు శుభ్రంగా ఉండడం వల్ల మనకు ఎటువంటి అనారోగ్య సమస్యలు రావని విద్యార్థులకు, గ్రామ ప్రజలకు తెలిపారు. శుక్రవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ డాక్టర్ విద్య , పంచాయతీ సెక్రెటరీ , విద్యార్థులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీజేవైఎం జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అషమొల్ల రాజశేఖర్ గౌడ్



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** బీజేవైఎం నూతన వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా అషమొల్ల రాజశేఖర్ గౌడ్ బాధ్యతలు చేపట్టారు. పట్టణ కేంద్రంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశంలో వనపర్తి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ చేతుల మీదుగా యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు గా రాజశేఖర్ గౌడ్ నియామక పత్రాన్ని అందుకున్నారు. జిల్లా అధ్యక్షులు నారాయణ మాట్లాడుతూ సమాజానికి యువకులు వెన్నెముక లాంటి వాళ్ళు , వారి సమస్యల పై బీజేవైఎం ముందుండి సమస్యలను పరిష్కరించే విధంగా ఉండాలని, తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలు విద్యార్థులకు నోటిఫికేషన్ లు , విద్యారంగంలోని పలు సమస్యల పట్ల ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తుందని, దాన్ని విధి విధానాలతో సక్రమంగా అమలు చేసే వరకు పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ ప్రభాకర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ ,జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ శైలం, రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

## పాలమూరు టూ అయోధ్య

(మొదటిపేజీ తరువాయి)

ఇన్‌ఛార్జ్‌ని నియమించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ ఎపి మిథున్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజారెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు సన్మాన కార్యక్రమం



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌకుంట్ల మండల జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్‌రావు మాట్లాడుతూ గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు పడుతున్న కష్టం గురించి, కరోనా సమయంలో వాళ్లు చేసిన సేవలు అంతా అంతా కాదని, తెల్లవారుజామున మన గ్రామంలో శుభ్రంగా ఉంచడానికి పారిశుద్ధ్య కార్మికులు ఎంతో సేవ చేస్తున్నారని, మన ఇంట్లో నీ చెత్తను మనం శుభ్రం చేసుకోవడానికి మనం ఎత్తివేయుటకు, ఇబ్బంది పడుతుంటాము, అటువంటిది పారిశుద్ధ కార్మికులు ఊరిలోని చెత్తను మొత్తం ఎత్తివేయడం జరుగుతుందని ఈ సందర్భంగా కిషన్ రావు పారిశుద్ధ్య కార్మికుల గురించి మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, పాపిగానీ ఆంజనేయులు, గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప స్వామి పూజ మహోత్సవ కార్యక్రమాలు

**కౌకుంట్ల మేజర్ న్యూస్:** మండలంలో బీరప్ప స్వామి వారి పూజా మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఇట్టి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు మైసమ్మ మారు పూజా కార్యక్రమం నిర్వహిస్తారు. అదేవిధంగా శనివారం రోజు శ్రీ బీరప్ప స్వామిని కృష్ణా నదికి తీసుకపోబడును. ఆదివారం రోజు శ్రీ బీరప్ప బజారు పటము వేయబడును. సోమవారం రోజు నరసింహస్వామి పూజలు చేయబడును. అందరూ హాజరై తీర్థ ప్రసాదాలను స్వీకరించగలరని కోరారు.

## ధ్వజ స్థంభం ప్రతిష్టాపనలో పాల్గొన్న సత్య యాదవ్



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని లింగారెడ్డి పల్లి గ్రామంలో గురువారం ఉదయం బిజెపి రాష్ట్ర యువనేత సత్యయదావ్ పాల్గొన్నారు స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించరు అనంతరం గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మంనించరు కార్యక్రమంలో మండల అధ్యక్షడు సత్యనారాయణ గోపాలరావు ఎంపిటిసి అంజి దామరగిద్ద ఉప సర్పంచ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే బందును విజయవంతం చేయండి

### - ఐఎఫ్‌టియు జిల్ల కార్యదర్శి నర్సింహ



**నారాయణపేట మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ ఆటో స్టాండ్ దగ్గర తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో శుక్రవారం జరిగే బంద్ సమ్మెను జయప్రదం చేయాలని కరపత్రాలు పంచి ప్రచార నిర్వహించడం జరిగిందనీ ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి బి నరసింహ తెలిపారు.

## పదోతరగతి అంతర్గత మార్కుల పరిశీలన



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** దేవరకద్రలోని వివిధ పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థుల యొక్క ఇంటర్నల్ మార్కులకు సంబంధించిన ప్రాజెక్ట్ బుక్స్ వెరిఫికేషన్ కోసం ప్రభుత్వ ఆదేశాల అనుసారం మండల టీమ్స్ వివిధ ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలను తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ టీం లీడర్ గా ప్రధానోపాధ్యాయులు బలరాం, సబ్జెక్ట్ కోఆర్డినేటర్‌గా శేఖరయ్య, శర్మ, లచ్చయ్య, సాయన్న, తపోవన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంజన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సీడబ్ల్యూసీ సభ్యులు వంశీ చంద్ రెడ్డి పర్యటన

**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** నేటి ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కాంగ్రెస్ పార్టీ సిడబ్ల్యూసి మెంబర్ వంశీచందర్ రెడ్డి చేస్తున్న న్యాయ యాత్రలో భాగంగా ఉదయం 9 గంటలకు కాకర్లపహాడ్ 10 గంటలకు రుద్రారం 11 గంటల నుండి నవాబుపేట ప్రాపర్ లో 12 గంటల వరకు స్ట్రీట్ కార్నర్ మీటింగ్ ఉంటుంది. ఇట్టి కార్యక్రమం నవాబుపేట కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ నీరటి రామచంద్రయ్య ఆధ్వర్యంలో జరుగుతుంది కావున దయచేసి కాంగ్రెస్‌కార్యకర్తలు నాయకులు అభిమానులు తప్పకుండా రాగలరాని కోరారు.

## కన్నుల పండుగగా రథోత్సవం : శ్రీచింతరేవుల ఆంజనేయస్వామికి ఆలయానికి పొటెత్తిన భక్తులు



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పెద్ద చింతరేవుల ఆంజనేయ స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించినారు. భక్తుల ఇలవేల్పు కోరికలు తీర్చే చింతరేవుల ఆంజనేయస్వామి ఆలయ పుణ్యక్షేత్రం ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కన్నుల పండుగగా కొనసాగాయి. వేలాది మంది భక్తులు తరలివస్తుండడంతో దారులన్ని భక్తులతో కిక్కిరిసిపోయింది. కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇతర ప్రాంతాల నుండి భక్తులు బ్రహోత్సవాలకు వచ్చి ప్రతిరోజు జరిగే స్వామివారి కళ్యాణోత్సవం తిలకించి భక్తులు పునీతులవుతున్నారు. బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన స్వామివారి రథోత్సవం బుధవారం రాత్రి 11 గంటల నుంచి గురువారం తెల్లవారుజామున వరకు జరిగింది. రథోత్సవానికి వచ్చే భక్తులతో పాటు బ్రహ్మోత్సవాల్లో స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులతో జనసంద్రంగా మారింది. ఇసుకేస్తే రాలనంత భక్తజన సందోహం మధ్య స్వామివారి రథోత్సవం కన్నుల పండుగగా జరిగింది. స్వామివారి రథోత్సవంలో భాగంగా ముందుగా స్వామివారి ప్రధాన గుడి నుండి ఊరేగింపుగా స్వామివారిని తీసుకెళ్లారు. ఈసందర్భంలో శ్రీఆంజనేయస్వామి నామస్మరణతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. రథోత్సవంపై స్వామివారి రాగానే ప్రధాన అర్చకులు రథానికి ప్రత్యేక పూజలు చేశారు. కాగా స్వామివారి రథాన్ని లాగడానికి భక్తులు పోటీపడ్డారు. వారం రోజుల పాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాలకు దాదాపు పరిసర ప్రాంతాల ప్రజలు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకుంటారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా గద్వాల పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## నేటిబంద్‌ను జయప్రధం చేద్దాం

### - మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షుడు ఆకుల వెంకటేష్



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** నేటి 16వ తేదీ శుక్రవారం జరగబోయే దేశవ్యాప్త గ్రామీణ భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలని, కేంద్ర బిజెపి ప్రభుత్వ, ఉద్యోగ,కార్మిక రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా జరగబోయే ఈ సమ్మెలో రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్ట్ %ఽ% ఔట్సోర్సింగ్ మున్సిపల్ కార్మికులు పాల్గొనాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు అనుబంధం ) జిల్లా అధ్యక్షుడు ఆకుల వెంకటేష్ పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం రాక ముందు ఉన్నటువంటి కార్మిక చట్టాలను, బిజెపి ప్రభుత్వం 4 లేబర్‌కోడ్లుగా మార్చి కార్మికులను నష్టపరిచే విధంగా పిఎఫ్, ఈఎస్ఐ,ప్రసూతి చట్టం గ్రాట్యూటీ చట్టం, అమలు కాకుండా నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. కనీస వేతనాలు అమలు చేయకుండా, ధరల నియంత్రణ చేయకుండా ప్రజల పైన అధిక భారం మోపుతున్నారని, ధరల పెరుగుదల వలన చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కుటుంబ వ్యయం భారమైతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేశారు. కమిషనర్‌కు సన్మానం జడ్చర్ల నూతన మున్సిపల్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎస్.రాజయ్యని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకముగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ కోశాధికారి, ఆర్గనైజింగ్ కార్యదర్శి, ఎస్.విజయ్‌కుమార్, కృష్ణ, ఉపాధ్యక్షులు, అలివేలు, అంజమ్మ, అరుణ్ కుమార్, ఫిట్టర్ యాదయ్య, ఎలక్ట్రిషన్ ఎండి. కరీం, వాటర్ మెన్ వెంకటయ్య, విద్యాసాగర్, పాల్గొన్నారు.

## గిరిజన యువకుడికి సహాయం చేసిన టీటీడీ బోర్డు మాజీ మెంబర్ మన్నే జీవన్ రెడ్డి





**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** నిరుపేద కుటుంబంలో పుట్టి అంచెలంచెలుగా ఎదుగుతూ ఒక పక్క తండ్రి లేక పోయినప్పటికీ తన భాదను గుండెల్లో దిగమింగుకొని ఇంటర్ పూర్తి చేసి,హైదరాబాద్ లో ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తు మరో పక్క స్పోర్ట్ పైన ప్రేమతో ఈ నెల 9న వరంగల్ లో రాష్ట్ర స్థాయిలో జరిగిన సాఫ్ట్ బాల్ లో విజయం సాధించి గురువారం జాతీయ స్థాయిలో జరగబోయే సాఫ్ట్ బాల్ టోర్నమెంట్ కి తెలంగాణ రాష్ట్రం తరుపున సాఫ్ట్ బాల్ ఆడడానికి వెళ్తున్న వంశీ నాయక్ శ్యామగడ్డ తండా గ్రామం కారుకొండ మండలం నవాబు పేట్ జిల్లా మహబూబ్నగర్ కు చెందిన యువకుడు వంశీ నాయక్ ఆర్థిక పరిస్థితి గురించి సోషల్ మీడియాలో సమాచారం అందగానే 20,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని మాజీ టీటీడీ బోర్డ్ మెంబర్ మన్నే జీవన్ రెడ్డి అందించారు. వెంటనే స్పందించి తనకు సహకరించిన మన్నే జీవన్ రెడ్డికి ఆ యువకుడు హృదపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తనకు చేసిన సహాయం చిరకాలంగా గుర్తించేందుకు ఉంటానని తెలిపారు.

## పరిశుద్ధ కార్మికులను సన్మానించిన అధికారులు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర గ్రామపంచాయతీలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమములో భాగంగా నేడు గురువారం ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు చేసి పారిశుద్ధ్య కార్మికులకు ఎంపీడీవో శ్రీనివాసరావు సన్మానం చేశారు. తదుపరి ఎంపిడిఓ శ్రీనివాసరావు అధికారులు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు యువకులు. సాంఘిక దురాచారాలు జరగకుండా మద్యపానం మత్తు పదార్థాలు మరియు గుట్కాలను సేవించకుండా ఉండాలని ప్రజలకు సూచించారు. ప్రజాపాలన కార్యక్రమ సర్వేలో అంగన్వాడి టీచర్లు మరియు ఆశ వర్కర్లు దేవరకద్ర మేజర్ గ్రామపంచాయతీ సర్వే త్వరగా పూర్తి చేసినందున వారికి కృతజ్ఞత తెలుపుతూనమని వారిని కూడా అభినందించారు. ముందు ముందు ఇంకా దేవరకద్ర మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలు ఏమైనా ఉన్నా ప్రజలలోకి అందరూ కలిసికట్టుగా తీసుకెళ్లాలని తెలిపరు.యువతకు స్వయం సహాయక సంఘాలకు గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికుల సేవలను కొనియాడుతూ వారికి సన్మానం చేసి ప్రతి ఒక్క పరిశుద్ధ కార్మికుని ఘనంగా అభినందించి సన్మానించారు. దేవరకద్ర గ్రామం స్వచ్ఛభారత్ గా పరిశుభ్రంగా ఉందంటే దానికి కారణం పరిశుద్ధ కార్మికులు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బందిలు తదితరులు పాల్గొన్నారు..

## జేఈఈ మెయిన్స్‌లో మెరిసిన బిజినపల్లి గురుకుల విద్యార్థులు

### - విద్యార్థులను అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్ సుమతి





**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రము లోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్ పరీక్ష లో అనిల్ 70.54 రామకృష్ణ 62.36 ఉత్తమ ర్యాంకులు సాధించి తమ సత్తా చాటారు. పేదింటి విద్యా కుసుమాలు ప్రైవేట్ కి దీటుగా ర్యాంకులు సాధించడం పట్ల విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సుమతి అభినందించారు. జేఈఈ మెయిన్స్ పరీక్షల లో బిజినపల్లి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు ఐఐటి అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సుమతి మాట్లాడుతూ గురుకుల విద్యాలయాల్లో చదువుతున్న తమ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ప్రభుత్వ అందిస్తున్న వసతులు ఉపయోగించుకుని గొప్ప విజయాలు సాధించినట్లు తెలిపారు జేఈఈ లో మంచి ఫలితాలు సాధించడంలో విద్యార్థులకు కృషి పట్టుదల ఎంతో ఉందన్నారు తమ అధ్యాపకుల చొరువ తో బిజినపల్లి గురుకుల పాఠశాలకు కు జిల్లా స్థాయిలో మంచి పేరు గడిచింది అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని మెరుగైన ఫలితాలు సాధిస్తామని విద్యార్థులకు తమ సహకారం తప్పకుండా ఉంటుందన్నారు. చదువుకు పేదరికం అడ్డు కాదన్నారు విజయం సాధించిన విద్యార్థులే ఇందుకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ, అధ్యాపక సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మృతిని కుటుంబసభ్యులను పరామర్శించి ఎమ్మెల్యే సతీమణి



**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** గద్వాల నియోజకవర్గం గట్టు మండలం పరిధిలోని తుమ్మల చెరువు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త అంప య్య కుమారుడు మల్లికార్జున్ మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి గ్రామానికి చేరుకుని ఆయన పార్థివ దేహానికి సందర్శించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. గట్టు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బజారి, భాస్కర్, గట్టు మండల పార్టీ యూత్ అధ్యక్షుడు సంతోష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికై గ్రామసభలు - ఉప్పునుంతల స్పెషలాఫీసర్ లక్ష్మణరావు



**ఉప్పునుంతల, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారానికై గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని పునుంతల స్పెషలాఫీసర్ లక్ష్మణరావు అన్నారు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం గ్రామసభ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడ సమస్య నెలకొన్న మా దృష్టికి తీసుకురావాలని గ్రామాల్లో ఎప్పటికప్పుడు శానిటేషన్ చేస్తూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని వారన్నారు గ్రామంలో నెలకొన్న సమస్యలపై వివిధ అభివృద్ధి పథకాలపై వివిధ పార్టీ నాయకులతో అన్ని శాఖల అధికారులతోచర్చ జరిగిందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శేఖర్ గౌడ్ వివిధ శాఖల సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రవాణా అధికారిగా బాధ్యతలు చేపట్టిన నవీన్



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** నాగర్ కర్నూలు జిల్లా రవాణా శాఖ అధికారిగా నవీన్ నియమితులయ్యారు. ఈమేరకు ఆయన గురువారం ఆర్టిఏ కార్యాలయంలో బాధ్య తలు చేపట్టారు. నారాయణపేట జిల్లా నుండి ఆయన నాగర్ కర్నూల్ జిల్లాకు బదిలీపై వచ్చారు. ప్రస్తుతం నాగర్ కర్నూల్ జిల్లా డీటీవోగా పనిచేస్తున్న ఎర్రి స్వామి సికింద్రాబాద్ డివిజన్ పరిధి రవాణా శాఖ అధికారిగా బదిలీపై వెళ్లారు. బదిలీపై వెళ్తున్న డిటిఓ ఎర్రి సామి ని కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

## యం.వి.యస్‌లో ఎం.కాం. ఎంట్రెన్స్ ఉచిత కోచింగ్



**మహబూబ్‌నగర్ విద్యా విభాగం మేజర్‌న్యూస్:** యం వి.యన్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల (స్వయం.)లో బి.కాం. త్రితీయ సంవత్సరం విద్యార్థులకు ఉచితంగా ఎ.కాం.ఎంట్రెన్స్ కోచింగ్‌ను గురువారం ప్రారంభించారు. కోచింగ్ కామర్స్ విభాగంలో పనిచేస్తున్న అధ్యాపకులందరు ఎం.కాం. ఎంట్రెన్స్‌తో ఉన్న వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తారు. కార్యక్రమంలో కామర్స్ విభాగాధిపతి బి.ఈశ్వరయ్య, అధ్యాపకులు డా.మహమ్మద్ సులేమాన్, నాగరాజచారి, మహమ్మద్ ఆరీఫ్, రుక్సానా బేగం, లావణ్య, రేష్మా బేగం, సరిత, భ్రమరాంబు, అఫ్రోజ్ జరీన్, రాజేష్ కుమార్, పాండు మరియు ఇంగ్లీష్ విభాగాధిపి బి.సతీష్ రెడ్డి పాల్గొన్నారు. ఎం.కాం.ఎంట్రెన్స్ ఉచిత కోచింగ్ ప్రారంభించిన కామర్స్ విభాగాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.పద్మావతి అభినందించారు.

## ఘనంగా ఎస్సై కు సన్మాన కార్యక్రమం



**వడ్డేపల్లి మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తున్న సంతోషంనుగురు వారం వడ్డేపల్లి బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్ గౌడ్ . మున్సిపాలిటీ అధ్యక్షులు వాల్మీకి రామకృష్ణ. ప్రధాన కార్యదర్శి పైపాడు వెంకటేశ్వర్లు .అధ్యక్షులు మోహన్ .యాదవ్. రంజిత్ గౌడ్ .రాజేష్ .పాల్గొన్నారు.

## రెండు లక్షల చెక్కు అందించిన ఎమ్మెల్యే విజయుడు



**అయిజ మేజర్ న్యూస్ :** గురువారం అయిజ మండలం రాజాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండి ప్రమాదవశాత్తు మరణించిన పెద్దయ్య కుటుంబానికి రెండు లక్షల రూపాయల చెక్కును అందజేసిన అలంపూర్ శాసనసభ సభ్యులు విజయుడు ఈ సందర్భంగా విజయుడు మాట్లాడుతూ విఆర్ఎస్ పార్టీ అధికారంలో లేకపోయినా కార్యకర్తలకు ఎప్పుడు అండగానే ఉంటూ వారి బాగోగులు చూసుకుంటుందని మన అధినేత కేసిఆర్ అలాంటి భరోసా కల్పించారని ఈ సందర్భంగా కార్యకర్తలకు తెలిపారు. సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకపురం రాముడు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వాయిలాల రంగారెడ్డి రాజపురం రమేష్ బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సఖి కేంద్రం మహిళలకు అండగా ఉంటుంది




**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల పట్టణంలోని ప్రియదర్శిని మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సఖి కేంద్రం ఆధ్వర్యంలో మహిళా అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాలేజీ ప్రిన్సిపల్ సంపత్ కుమార్, సిడిపిఓ హేమలత హాజరయ్యారు. సిడిపిఓ హేమలత మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఎన్నో రకాలుగా సమస్యలను ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారం కోసం, మహిళల రక్షణ కోసం ప్రభుత్వము ఎన్నో సహాయ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే షీ టీమ్స్ అని భరోసా సెంటర్స్, అలాగే సఖి కేంద్రంవంటి సంస్థలను ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నదన్నారు. ఈ సేవలను సమాజంలోని మహిళలు, విద్యార్థినీలు ఉపయోగించుకొని రక్షణ పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ కవిత, సి డబ్ల్యూ సి మెంబర్ జయ భారతి, షీ టీమ్స్ ఎస్ఐ శైలజ, హబ్స్ నుంచి జ్యోష్ణ, భరోసా సిబ్బంది శ్వేత, సఖి సెంటర్ కేస్ వర్కర్ స్వాతి, ఐసిపియస్ లీగల్ కౌన్సిలర్ శివ,మరియు చైల్డ్ లైన్ సభ్యులు దస్తగిరి పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల లైబ్రేరియన్‌గా ఎంపికైన అయిజ యువకుడు



**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణానికి చెందిన వాపనగిరి ప్రేమ్ కుమార్ గత సంవత్సరం ఆగస్టులో నిర్వహించిన గురుకుల బోర్డు పరీక్షలో ప్రతిభ కనబరిచి గురుకులాల్లో పాఠశాల లైబ్రేరియన్ ఉద్యోగం పొందారు మధ్యతరగతి కుటుంబానికి చెందిన ప్రేమ్ కుమార్ ప్రాథమిక విద్యాభ్యాసం 5లో పూర్తవగా ఇంటర్ నుంచి పోస్ట్ గ్రాడ్యుయేట్ వరకు జిల్లా కేంద్రమైన గద్వాలలో కొనసాగింది అలాగే బిఎల్ఐఎసి, ఎంఎల్ఐఎస్‌సి అను లైబ్రేరియన్ కోర్సులను హైదరాబాదులో పూర్తి చేశారు. అనంతరం గురుకుల డిగ్రీ కాలేజీలో పొరుగు సేవల పద్ధతిన జూనియర్ అసిస్టెంట్గా దాదాపు 6 సంవత్సరాలు పనిచేసి అనంతరం రాజీనామా చేసి లైబ్రేరియన్ కు హైదరాబాదులో కోచింగ్ తీసుకుని ప్రభుత్వ ఉద్యోగం లైబ్రేరియన్‌గా సంపాదించారు. చదువును కష్టంగా కాక ఇష్టపడి చదవాలని ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ అన్నారు. నూతన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన వెంటనే త్వరగా ఉద్యోగాలు ఇచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి మరియు గురుకుల బోర్డుకి కృతజ్ఞతలు తెలియజేశారు గురువారం రోజున లైబ్రరీ సొసైటీ అధికారుల చేత ఆర్డర్ కాపీని తీసుకున్నారు. తల్లిదండ్రులు బారినే ఇంతటి గొప్ప స్థాయికి ఎదగనని ప్రేమ చెప్పుకొచ్చారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెంది న గుంటి శివయ్య మరణించడంతో ఆ కుటుంబానికి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆర్థిక సహాయం కింద5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు మృతి చెందిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో స్పందించి ఆయన రూపాయలు పంపించగా నాయకులు అందజేశారు.

## లా, ఇంజనీరింగ్ కళాశాలను పియులోనే ఏర్పాటు చేయాలి - పియు విద్యార్థి సంఘాల డిమాండ్



**మహబూబ్‌నగర్ పియు మేజర్ న్యూస్:** లా అండ్ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయడం కోసం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణతో కూడిన గోడపత్రికను గురువారం ఆవిష్కరించారు. సంఘాల నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి మహబుబ్ నగర్ విద్యారంగంలో అత్యంత వెనుకబాటుకు గురవుతుందని పాలమూరు విశ్వవిద్యాలయాన్ని నాటి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని కానీ నేటికీ నిధుల సమస్యలతో కొట్టుమిట్టాడుతుందన్నారు. సాధారణ కోర్సులకే అంకితం అయ్యిందని న్యాయవిద్య ఇంజనీరింగ్ విద్యను ఉమ్మడి జిల్లా విద్యార్థులకు అందించాలని మహబుబ్ నగర్ కు మంజూరైన ఇంజనీరింగ్ పాలమూరు యూనివర్సిటీ క్యాంపస్ లో ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ పీజీ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ “డాక్టర్ మన్నెముని కృష్ణయ్య,పొలిటికల్ సైన్స్ ఎచ్ఓడి నాగం కుమారస్వామి, అధ్యాపకులు డాక్టర్” భూమయ్య, డాక్టర్” విజయభాస్కర్, ఎమ్.గాల్లెన్న, రంగప్ప, విద్యార్థి సంఘాలు పియుజెఎసి,ఎస్ఎఫ్ఐ, బిఆర్ ఎస్వీ, పిడిఎస్‌యు, ఎం ఎస్ ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## అయిజ నూతన మున్సిపల్ కమిషనర్‌గా సి సత్య బాబు



**అయిజ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లాలో అతిపెద్ద మండలంగా పేరు పొందిన అయిజ మున్సిపా లిటీ అయినప్పటి నుంచి చాలామంది కమిషనర్లు మారుతూ వచ్చారు వారికున్న అతి కొద్ది సమయంలో వారి వారు సేవలు మున్సిపాలిటీకి అందించారు త్వరలో రానున్న పార్లమెంటరీ ఎలక్షన్ల సందర్భంగా ఐజ మున్సిపాలిటీలో అధికారుల బదలాయింపులో నూతన మున్సిపల్ కమిషనర్‌గా సి సత్యబాబు గురువారం రోజున బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా నూతన కమిషనర్ మాట్లాడుతూ ఐజ పట్టణ కేంద్రంలో రాష్ట్ర స్థాయిలో అన్ని అన్ని విధాలుగా పారిశుద్ధ్య తాగునీటి వీధి దీపాలు వీధి రోడ్లు ఇలా ప్రతి డిపార్ట్మెంట్లో నా వంతు కృషిగా మంచి చేస్తానని అలాగే ప్రజలు మున్సిపల్ అధికారులకు సహకరించాలని సకాలంలో పనులు చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. నూతనంగా బాధితులు స్వీకరించిన కమిషనర్ కు పలువురు అభినందనలు తెలిపారు.

## ఎంపీని కలిసిన మాజీ సర్పంచులు



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యుడు మన్నెం శ్రీనివాస్ రెడ్డిని జడ్చర్లకు చెందిన పలువురు మాజీ సర్పంచులు గురువారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని పూల మొక్కను అందజేశారు. వారు ఆయనతో మాట్లాడుతూ గ్రామపంచాయతీలకు రావాల్సిన కేంద్రం పెండింగ్ నిధులు తొందరగా వచ్చేటట్లు చూడమని కోరగా ఎంపీ అందుకు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఎంపిని కలిసిన వారిలో దేవుని గుట్ట తండా మాజీ సర్పంచ్ రాములు నాయక్, మాటుబండ మాజీ సర్పంచ్ తిరుపతి రాథోడ్ ఉన్నారు.

## సార్వత్రిక సమ్మెకు మద్దతుగా ఉపాధ్యాయుల ర్యాలీ



**వనపర్తిటౌన్, మేజర్‌న్యూస్:**రైతులు, కూలీలు కార్మికులు పిలుపునిచ్చిన సార్వత్రిక సమ్మెకు సంఘీభావంగా గురువారం జిల్లా కేంద్రంలో యుఎస్పిఎస్ ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్, డిటిఎఫ్ నాయకులు ఎస్.ఎస్.రవిప్రసాద్ గౌడ్ ,డి.కృష్ణయ్య ,కే.యేసోఫ్, మద్దిలేటి మాట్లాడుతూ రైతులకు కూలీలకు,కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని వారు ఎండగట్టారు. ఉద్యోగులకు ఇన్కమ్ టాక్స్ పరిధిని పెంచాలని డిమాండ్ చేశారు. సమ్మెకు సంఘీభావంగా ఆయా పాఠశాలలో నల్లరిబ్బన్ లు ధరించి నిరసన వ్యక్తం చేయాలని కోరారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా దగ్గర నిరసన వ్యక్తం చేసి అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.వెంకటేష్, బి శ్రీనివాసులు, శాంతన్న, చిరంజీవి, బి నరేందర్, మురళి , లక్ష్మణ్ గౌడ్, వెంకటేష్, ఐ నారాయణ, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు : ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ




**పాలమూరు మేజర్ న్యూస్ :** కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు నేడు జరగనున్న సార్వత్రిక సమ్మెకు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఆ సంఘం స్టీరింగ్ కమిటీ నాయకులు రవికుమార్, వెంకటేష్, ఆదిత్య, మహమూద్ తెలిపారు. సమ్మెకు మద్దతుగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, రైతులకు కనీసం మద్దతు ధర చట్టం చేయాలని, విద్యుత్ చట్ట సవరణను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఉద్యోగ భద్రత కల్పించాలని ,వేతన జీవులపై ఆదాయ పన్ను భారాన్ని తగ్గించాలని, రాయితీ పరిమితిని పెంచాలని సిపిఎస్ ను రద్దు చేయాలని, పి ఎఫ్ ఆర్ డి ఏ రద్దు చేయాలని పెద్ద ఎత్తున నినదించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో కిష్టయ్య ,రాఘవాచారి, రామదాసు, శ్రీనివాసులు, హేమంత్ కుమార్ ,విజయలక్ష్మి వామన్ కుమార్, జయంతి, నర్మదా ,అజయ్, జావిద్, నరసప్ప పాల్గొన్నారు.

## గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

### - ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు కోళ్ల వెంకటన్న



**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** కేంద్ర బిజెపి మతతత్వ ,కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా కార్మిక, కర్షకులు నిర్వహించే భారత్ గ్రామీణ బందను జయప్రదం చేయాలనీ ఐఎఫ్‌టియు. ఆధ్వర్యంలో గురువారం చిన్నచింతకుంట మండల పరిధిలోని ఫర్ధిపూర్ గ్రామంలో భవన నిర్మాణ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు కోళ్ల వెంకటన్న రు. కేంద్రం కులం పేరుతో మతం పేరుతో దేశాన్ని విభజించడానికి కార్మిక వర్గం వ్యతిరేకించాలని వీటన్నిటి నేపథ్యంలో ఫిబ్రవరి 16న జరిగే సమ్మెలో వివిధ రంగాల కార్మికులు అధికంగా పాల్గొనాలని ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు కోళ్ల వెంకటన్న పిలుపిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

## పానగల్ ఎంపీడీవోగా కోటేశ్వర్



**పానగల్ మేజర్‌న్యూస్:** పానగల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కోటేశ్వర్ నియమితులయ్యారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించారు, ఇంచార్జ్ ఎంపీడీవో గా కొనసాగిన మండల పంచాయతీ అధికారి రఘురాం ఎంపీడీవో కోటేశ్వరరావు బాధ్యతలను అప్పజెప్పారు. ఈ సందర్భంగా ఎంపి వో రఘురాం తోపాటు పంచాయతీ కార్యదర్శులు ఏపీవో కుర్మయ్య ఉపాధిహామీ సిబ్బంది నూతన ఎంపీడీవో కోటేశ్వర్ ను సన్మానించి పూల మొక్కను అందజేశారు, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఉపాధిహామీ సిబ్బందితో ఎంపీడీవో కోటేశ్వర్ సమావేశమయ్యారు. పానగల్ మండల అభివృద్ధి కోసం తనవంతుగా కృషి చేస్తానని అధికారులు ప్రజాప్రతినిధులు రాజకీయ పార్టీల నాయకులు తనకు సహకరించాలని కోరారు.

## గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

### - సిఐటియు మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు



**ఉండవెల్లి మేజర్ న్యూస్:** గురువారం ఉండవెల్లి మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జీకే ఈదన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా రేపు జరుగుతున్న దేశవ్యాప్త సమ్మె గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రైతు సంఘం జిల్లా నాయకులు సింగరాజు మద్దిలేటి, సిఐటియు ఉండవెల్లి మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు అలీ అక్బర్, ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు శ్రీనివాసులు, రాముడు, పెద్దయ్య, శ్రీరాములు, హమాలి యూనియన్ నాయకులు శ్రీను, వెంకట్రాముడు తదితరులు పాల్గొన్నారు.

## రేపు జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి అఖిలపక్ష పార్టీల నాయకుల పిలుపు



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక కర్షక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా శుక్రవారం జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొనాలని కార్మిక సంఘాల నేతలు అఖిలపక్ష పార్టీల నాయకులు నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సమస్త ప్రజానీకానికి పిలుపునిచ్చారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి అఖిలపక్ష పార్టీల నాయకులు సిపిఐ రాష్ట్ర నాయకులు ఆనంద్ జి సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాసులు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తుందని దీని మూలంగా కార్మిక వర్గం పూర్తిగా సంక్షోభంలోకి నెట్టబడిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్ నిజాముద్దీన్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, సిపిఐ నాయకులు వెంకటేష్, సిఐటియు జిల్లా కోశాధికారి కొంపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌సభ ఎన్నికల్లో బిసిలకే టికెట్లు ఇవ్వాలి

### - రాజకీయ పక్షాలను కోరిన బిసి సంఘాలు - రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మాణం





**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని మహబూబ్‌నగర్‌లో వివిధ రాజకీయ పార్టీలు బిసి అభ్యర్థులను గుర్తించి టికెట్లు కెటాయించాలని బిసి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం టియన్‌జిఓ భవన్‌లో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో నాయకులు కలిసికట్టుగా తీర్మాణం చేశారు. బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ సాగర్ అధ్యక్షతన జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో పలు సంఘాల ప్రతినిధులు పాల్గొని తమ తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. రాజ్యాధికారమే ధ్యేయంగా ఇక ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలో 60 నుండి 65% ఉన్న బిసి జనాభాలో ఇంతవరకు ఇద్దరికి మాత్రమే పార్లమెంట్‌లో అడుగుపెట్టే అవకాశం కలిగింది అన్నారు. వివిధ రాజకీయ పార్టీలు లోక్‌సభ ఎన్నికల్లో బిసి అభ్యర్థులను విస్మరిస్తే అగ్రవర్ణ అభ్యర్థులకు తగిన గుణపాఠం చెప్తుతామన్నారు. బిసి అభ్యర్థులను గెలిపించే బాధ్యత బిసి సమాజ్ తీసుకుంటుందన్నారు. చట్టసభలో బిసిలకు ప్రాధాన్యత ఇవ్వాలని దామాషా ప్రకారం సీట్లు కెటాయించాలని కుల సంఘాల నాయకులు కొరారు. ఈ సమావేశంలో వివిధ బిసి కులాల ప్రతినిధులు సూర్యరావు, సవారి సత్యం, సత్యం, లక్ష్మణ్ గౌడ్, గంజి అంజనేయులు, ప్రణీల్ చందర్, నారాయణ యాదవ్, రజక శ్రీనివాస్‌లు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా తెలుగు రాష్ట్రాల బాస్కెట్ బాల్ పోటీలు



**అయిజ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం లోని ఉత్తనూరు గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ ధన్వంతరి వెంకటేశ్వర స్వామి జాతర సంబరాలలో భాగంగా స్వర్గీయ పులకుర్తి తిరుమల్ రెడ్డి జ్ఞాపకార్థం తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల స్థాయి బాస్కెట్ బాల్ పోటీలు పురుషులకు మరియు స్త్రీ లకు అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. ఈ సంధర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పట్టణాలు, నగరాలకే పరిమితం అయిన ఈ బాస్కెట్ బాల్ పోటీలను స్వర్గీయ పులకూర్తి తిరూమల్ రెడ్డి చొరవతో ఉత్తనూరూ గ్రామంలో గత నాలుగు సంవత్సరాలుగా నిర్వహిస్తున్నాం. బాస్కెట్ బాల్ ఆటను గ్రామీణ ప్రాంతాలకు చేరువ చేసిన ఘనత తిరుమల్ రెడ్డి దే అన్నారు. ఇలాంటి గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామీణ ప్రాంతాల క్రీడాకారలకు సూచించారు. చరుకుదనం, వేగం మరియు ఖచ్చితత్వానికి నిలయమైన ఈ ఆట ద్వారా మానసిక, శారీరక ఆరోగ్యాన్ని సాధించవచ్చని అన్నారు. ఏ పోటీలలో అయినా గెలుపు ఓటములు ఉంటాయని, గెలిచినప్పుడు పొంగిపోక ఒడినప్పుడు కృంగిపోకుండా గెలుపు ఓటముల సమానంగా తీసుకునే స్థిరత్వాన్ని సాధించాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు, బాస్కెట్ బాల్ పోటీల నిర్వాహకులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## సంతూర్ స్కాలర్షిప్‌కు 30 మంది విద్యార్థినుల ఎంపిక



**మహబూబ్ నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** ప్రతి సంవత్సరం విప్రో కంపెనీ వారు విద్యార్థుల చదువు కొరకు అమ్మాయిల భవిష్యత్తు కొరకు స్కాలర్షిప్స్ ను అందిస్తున్నారు . సంతూర్ వుమెన్ స్కాలర్షిప్స్ కార్యక్రమం ప్రతి సంవత్సరం 1800 మంది విద్యార్థులకు టెన్త్ ఇంటర్ ప్రభుత్వ పాఠశాల మరియు కళాశాలలోనే చదివిన వారికి ఇవ్వాలని నిబంధనల ప్రకారం నిర్వహిస్తారని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయకుమార్ గురువారం ప్రకటనలో తెలిపారు .ఈ సంవత్సరానికి గాను ఎన్టీఆర్ కళాశాల నుంచి 30 మంది విద్యార్థులు బిఏ, బీకాం, బీఎస్సీ గ్రూపులకు చెందిన అమ్మాయిలు సంతూర్ స్కాలర్షిప్స్ ను అందుకున్నారని తెలిపారు. వీరు ప్రతినెల రూ:2000 చొప్పున సంవత్సరానికి రూ: 24000, వీరి డిగ్రీ పూర్తి అయ్యే మూడు సంవత్సరాల గాను రూ:72000 అందుకుంటారన్నారు. అమౌంట్ను విద్యార్థినుల విద్య అభివృద్ధికై ఖర్చు చేసుకోవాలని విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయ్ కుమార్ సూచించారు. ఎంపిక కాబడిన విద్యార్థినులను ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం అభినందించారు.

## దేశ వ్యాప్త సమ్మె గ్రామీణ బందును జయప్రదం చేయండి

### - జిల్లా ఉపాధ్యక్షులు నందిపేట భాస్కర్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ఈనెల పిబ్రవరి 16న దేశ వ్యాప్త సమ్మె గ్రామీణ బందును జయప్రదం చేయాలనీ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిపేట భాస్కర్ అన్నారు గురువారం మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్, మతత్వ విధానాలను అవలంబిస్తూ ప్రతిఘటనలకు పూనుకోవాలని చూస్తుందని అన్నారు కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలనుఎండగడుతూ నరేంద్రమోడీ తీసుకొచ్చిన కార్మికుల లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని కోట్లాది మంది కార్మికులకు వర్తించే ఈపిఎఫ్ పెంపు సీపీఎఫ్ రద్దు చేసి పాత పెన్షన్ విధానంను పునరుద్దరణ వంటి అమలుకై జరుగుతున్నా దేశ వ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బందుకు మద్దతు తెలిపి విజవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యుడు సి రామకృష్ణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్%డ% వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తుమ్మ మహేష్ గ్రామ పంచాయతీ వర్కర్స్ మైసమ్మ పార్వతమ్మ రాముడు బాలస్వామి చంద్రమ్మ పర్శరాములు వెంకట్ లక్ష్మయ్య బాబు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి అంతర్గత మార్కుల పరిశీలన



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేరూర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కౌకుంట్ల, బిబికేయండివి హైస్కూల్ పేరూర్, పాఠశాలలలో పదవ తరగతి అంతర్గత మార్కుల పరిశీలన జిహెచ్ఎం బృందం, సబ్జెక్టు కోఆర్డినేటర్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం బృందం టీం లీడర్ పద్మ మరియు సబ్జెక్టు కోఆర్డినేటర్లు సుమన్ మహారాజ్, గుముడాల చక్రవర్తి గౌడ్, దత్త ప్రసాద్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## 500 మందికి ఓ ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలి

**నారాయణపేట మేజర్న్యూస్:** నారాయణపేట జిల్లాలో దాదాపు రెండు వందల పంచాయతీ ఉండగా లక్షల జనాభాకు కొన్ని ఆధార్ సెంటర్లు ఉండటం ద్వారా నిరుపేదలకు చాలా తీవ్రమైన ఇబ్బందులు కలుగుతుందనీ సమాచార హక్కు చట్టం నాయకుడు మోహన్ రాజ్ అన్నరు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ సెంటర్లకి సమయపాలన పాటించక పోవడం ఆధార్ నిర్వాహకులు పెద్దమొత్తంలో డబ్బులు తీసుకొని ఆధార్దింపుతున్నరాని అయన మండిపడ్డారు. ఇట్టి సమస్యను జిల్లా ఇడిఎం మేనేజర్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లి 500 జనాభాప్రతిపాధికన ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలన్నారు.

## కో ఆప్షన్ ఎన్నిక పూర్తి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయంలో గురువారం కో ఆప్షన్ ఎన్నికను నిర్వహించారు ఇట్టి ఎన్నికకు ఆయ గ్రామాల ఎంపిటిసిలు హాజరై కో ఆప్షన్ మెంబర్గా మహమ్మద్ రఫీను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎంపీడీఓ శ్రీధర్ తెలిపారు కార్యక్రమంలో పెట ఆర్డీవో ఎంపిపి బక్క నర్సప్ప ఎంపిటిసి లు కిషనరావు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సెక్రటరీని సన్మానించిన యువకులు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వత్తుగుండ్ల గ్రామ పంచాయతి సెక్రటరీగా భాద్యత లను తీసుకున్న హనుమంతునాయక్ను గురువారం మ్యాకాలి శ్రీనివాస్ రఘు రాజు పిల్లు అసిస్టెంట్ మనిక్, నారయణ గొల్ల నారాయణ తదిరులు సన్మనించారు.

## డిసిసి బ్యాంకు అధ్వర్యంలో విద్యార్థులు అవగాహన



**దామరగిద్ద మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కంసాన్పల్లి గ్రామంలో గురువారం ఉదయం నారాయణ పెట జిల్లా డిసిసి బ్యాంకు అధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో పొదుపు బ్యాంకు సంభందిత అంశాల గూర్చి సమావేశం నిర్వహించారు కార్యక్రమంలో మేనేజర్ మహిందర్ అస్లం సెక్రెటరీ భాస్కర్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలో హరిజనవాడ 21వ వార్డుకు చెందిన అత్మూరి బాలస్వామి అనారోగ్యం బాగా లేక మృతి చెందాడు. 21వ వార్డు కౌన్సిలర్ వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి సమాచారం ఇవ్వగా మృతుని కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, కౌన్సిలర్ బ్రహ్మం, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, సూరి, శీనులు బాలస్వామి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారు హామీ ఇచ్చారు.

## గుట్కా మత్తు పదార్థాలకు ప్రజలు దూరంగా ఉండాలి

### - ప్రత్యేక అధికారి విజయసింహ



**వనపర్తి రూరల్, మేజర్ న్యూస్ :** వనపర్తి మండలంలోని పెద్దగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రత్యేక అధికారి విజయసింహ అధ్యక్షతన గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. "సాంఘిక దురాచారాలు జరగకుండా, మత్తు పదార్థాలు, గుట్కా మందు సేవించకుండా ఉండేటట్లు గ్రామ ప్రజలకు సందేశం ఇచ్చుట" అను ఎజెండా అంశంపై ప్రత్యేక గ్రామసభ నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. గ్రామసభలో గ్రామ ప్రత్యేక అధికారి విజయసింహ మాట్లాడుతూ గ్రామంలోని యువకులు గుట్కా, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్, సర్పంచ్ నాగపురి కొండన్న, ఫీల్డ్ అసిస్టెంట్ నయ్యిం పాషా , అంగన్వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీ వెంకటేశ్వర అలివేలు మంగమ్మ కళ్యాణోత్సవం

### - ఎమ్మెల్యే తరపున పట్టు వస్త్రాల అందజేత



**బిజినపల్లి మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని పాలెం గ్రామంలో బుధవారం శ్రీ వెంకటేశ్వర అలివేలు మంగమ్మ కళ్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. వేదపండితుల వేదమంత్రోచ్ఛరణాల మధ్య, అశేష జనం, భక్తుల మధ్య స్వామివారి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి స్వామి వారి కళ్యాణోత్సవానికి పట్టువస్త్రాలను పంపించారు. ఆలయ అర్చకులకు, అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి పంపిన పట్టు వస్త్రాలను గ్రామస్తులు గంగు కృష్ణవేణి, గంగు ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవిందు, రామకృష్ణ, ఉపసర్పంచి రాములు అందజేశారు. కార్యక్రమంలో జయ కృష్ణ, ఆలయ మాజీ చైర్మన్ శేఖర్ రెడ్డి, సభ్యులు నారాయణరెడ్డి, సురేందర్ రెడ్డి, గంధం వెంకటేశ్వర్లు, సొప్పరి బాలస్వామి తదితరులున్నారు .

## మాడలోన్ శాంక్షన్ డబ్బులు ఇప్పించాలని ఎమ్మెల్యేకు వినతి

**వెల్దండ :** గత సంవత్సరం గిరిజనుల పేరిట మాడా లోన్ శాంక్షన్ అయినా నేటికీ లబ్ధిదారులకు ఆ డబ్బు అందలేదని వెంటనే చొరవ తీసుకొని శాంక్షన్ అయిన డబ్బు ఇప్పించాలని కోరుతూ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి మండల గిరిజన సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వెంటనే లబ్ధిదారులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు వినతిలో కోరారు. ఈ ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్, వెల్దండ మండల గిరిజన సంఘం అధ్యక్షులు పంతుల నాయక్, సీనియర్ నాయకులు వెంకట్ నాయక్, టక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్గా డి. గాయత్రి

### మున్సిపల్ కమిషనర్గా నరేష్ బాబుబాధ్యతల స్వీకరణ





**నాగర్కర్నూల్, మేజర్ న్యూస్:** నాగర్ కర్నూలు జిల్లా నూతన మద్య నిషేధం, అబ్కారీ అధికారిగా డి. గాయత్రి ,మున్సిపల్ కమీషనర్ గా నరేష్బాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. అనంతరం ఆమె కలెక్టరేట్లోని తన చాంబర్లో బాధ్యతలు స్వీకరించారు. డి గాయత్రి ఇంతవరకు వికారాబాద్ జిల్లా మద్యనిషేధం, అబ్కారీ అధికారిగా బాధ్యతలు నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో పనిచేసిన జిల్లా మద్యనిషేధం, అబ్కారీ శాఖ అధికారి షేక్ ఫయాజుద్దీన్ మల్కాజ్గిరి మేడ్చల్ జిల్లాకు బదిలీపై వెళ్లారు. నాగర్ కర్నూల్ మున్సిపల్ నూతన కమిషనర్ నరేష్ బాబు గురువారం జిల్లా కలెక్టర్ ను కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు.

## ఎస్.ఐ.రవి సన్మానించిన జంగయ్య యాదవ్

**వెల్దండ:** ఇటీవల నూతనంగా ఎస్ఐగా నియమితులైన ఎం.రవిని జియగూడ యాదవ సంఘం అధ్యక్షుడు జక్కుల చిన్న జంగయ్య యాదవ్ అధ్వర్యంలో వెల్దండ పోలీస్ స్టేషన్ లో బుదవారం ఘనంగా సన్మానిచ్చారు. ఈ సందర్భంగా పూల మాలలు వేసి శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేయాలని ఆయన కోరారు. నారకట్ల రమేష్ యాదవ్ , శ్రీనివాస్ యాదవ్, రవీందర్ యాదవ్, మల్లేష్ యాదవ్, మహిపాల్ నాయక్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోపాలపేట ఎంపీడీవోగా ఎం శంకర్



**గోపాలపేట మేజర్ న్యూస్:** గోపాలపేట మండల ఎంపీడీవో గా ఎం శంకర్ గురువారం నాడు బాధ్యతలు చేపట్టారు మండల పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జిగా పని చేస్తున్న ఎంపీ ఓ హుసేనప్ప ద్వారా చార్జి తీసుకున్నారు గతంలో ఈయన నాగర్ కర్నూలు జిల్లాలో ఎంపీడీవో గా పనిచేశారు బదిలీపై మండలానికి వచ్చారు ఈ సందర్భంగా సిబ్బంది శాలువా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో ఏపీఓ నరేందర్ గ్రామ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

## రైతన్నలకు అవగాహన సదస్సు



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** పట్టణంలోని యుటి ఎఫ్ భవన్లో ఫెర్టిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో గురువారం రైతన్నలకు అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ఫెర్టిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ టెక్నికల్ డెవలప్మెంట్ ఆఫీసర్ రాజయ్య, జోనల్ మేనేజర్ శివకుమార్, సేల్స్ మేనేజర్ బాలరాజ్ మామిడి, వరి, కూరగాయ పంటల గురించి రైతన్నలు అడిగిన పలు సందేశాలకు సూచనలు ఇవ్వడం జరిగింది, మామిడి పంటలో అధిక దిగుబడి, కాయలు సైజు పెరగాలంటే ఏం చేయాలి దానిపై రైతులకు వివరించారు, జెంటోల్, దార్మలిన్ మందులు ఎలా వాడాలి, వరి, కూరగాయల పంటలో వచ్చే తెగుళ్ల గురించి రైతులకు వీడియో రూపంలో స్క్రీన్ పై క్లుప్తంగా చూపిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు తదితరులు ఉన్నారు.

## నేటి దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి : ఐయన్టియుసి మండల అధ్యక్షులు బాలరాజు

**లింగాల, మేజర్న్యూస్:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసనగా నేడు నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఐఎన్టియుసి మండల అధ్యక్షులు బాలరాజు కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. అచ్చంపేట ఎమ్మెల్యే డా, వంశీ కృష్ణ , ఐయన్టియుసి రాష్ట్ర అధ్యక్షులు బుద్ధారం నరహరి, తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ ఆదేశాల మేరకు గురువారం లింగాల మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. పది సంవత్సరాల బిజెపి పాలనలో కార్మికులకు కర్షకులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులకు నష్టం కలిగించే విధంగా కార్మిక చట్టాలను మారుస్తూ ఒక నియంత పాలనను కొనసాగిస్తుంది, కేంద్ర ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకిస్తూ కార్మిక హక్కులను కాపాడే విధంగా నేడు జరిగే భారత్ బంద్ లో కార్మిక కర్షక మేధావి వర్గాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సగర సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** మహబూబ్నగర్ జిల్లా కౌకుంట్ల మండలంలోని పేరూరు గ్రామంలో సగర సంఘం భవనం లో జిల్లా సగర సంఘం ఉపాధ్యక్షుడు ఆర్. సి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ సగర సంఘం యొక్క క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో పేరూరు సగర సంఘం నాయకులు ఆర్. బి.శ్రీనివాస్ సగర,చిలుక ఆంజనేయులుసగర, గౌని వెంకటయ్య, గౌని కృష్ణయ్య, నాగరాల ఆంజనేయులు, ఆర్.బి.సతీష్, గౌని శ్రీ కాంత్, గౌని రవిసాగర్, చిలుక లక్ష్మయ్య, కె.లక్ష్మయ్య, గౌని రాఘవేంద్ర,గౌని సత్యనారాయణ, నాగరాల గోపాల్ కృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



**ఊర్కొండ, మేజర్ న్యూస్:** మండలంలోని ముచ్చర్లపల్లి గ్రామంలో గురువారం అధికారులు స్థానిక నాయకులతో కలిసి కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి చెక్కులు ఎంతో లబ్ది చేకూరుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో గిర్దావారులు సతీష్ చంద్ర పలు పార్టీలకు చెందిన నాయకులు బక్క జంగయ్య, తిరుపతి రెడ్డి, ధర్మేందర్ రెడ్డి, పాండు యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, జంగయ్య తదితరులు ఉన్నారు.

## కార్మిక భారత్ బంద్‌ను విజయవంతం చేయండి
## బీడీ ఫ్యాక్టరీ యజమాన్యాలకుసమ్మె నోటీస్



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు నల్ల చట్టాలను వెనక్కి తీసుకొని యధాతథంగా పాత రాజ్యాంగ పరిధి లోని చట్టాలను అమలు చేయుటకై పలు కార్మిక సంఘాలు ఇచ్చిన భారత్ బంద్ ను సంపూర్ణంగా విజయవంతం చేయాలని తెలంగాణ కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా కార్యదర్శి పి. యాదగిరి తెలిపారు గురువారం చిన్న చింత కుంట మండలకేంద్రములో కార్మికులతో కలిసి బీడీ ఫ్యాక్టరీ యాజమాన్యాలకు సమ్మె నోటీసు ఇచ్చి బంద్ కు సహకరించాలని విజ్ఞప్తి చేశారు వెంకటన్న, రాజు, రాము,బాబు, నర్సింహ, వనజ, ఎస్తేర, నర్సమ్మ పాల్గొన్నారు.

## విసరాఫ్ కృష్ణకు ఘన నివాళులు



**నారాయణపేట మేజర్‌న్యూస్:** నారాయణపేట ప్రముఖ బంగారు వ్యాపారవేత్త వి సరాఫ్ కృష్ణ ఏకాదశ దినకర్మ కార్యక్రమం వారి కుటుంబ సభ్యులు గురువారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ వివిధ పార్టీల నాయకులు పట్టణ ప్రముఖులు వ్యాపారవేత్తలు ముదిరాజ్ సంఘం నాయకులు ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు నాగరాజు కొనంగేరి హన్మంతు మిర్చి వెంకటయ్య, రాము, గురు మేస్త్రి, గబ్బర్ రాజు, కొనంగేరి జనార్ధన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచి టీ ప్రకాష్ రావు మాతృమూర్తి తెడ్లపల్లి. కౌ న ల్య వ్మ(106) దశదిన కార్యక్రమానికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌసల్యమ్మ చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కౌసల్యమ్మ వంద సంవత్సరాలు పైబడి జీవించడం గొప్పగా అభివర్ణించారు. భావితరాలకు దిక్సూచిగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి కెవియన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కుటుంబీకులు బంధువులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన మాజీ సర్పంచ్ భీమయ్యను పరామర్శించిన నాయకులు



**వెల్దండ.** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి యన్నం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మండల పరిధిలోని బర్కత్ పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భీమయ్య కురుమ ను. గురువారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్. ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు శంకర్ నాయక్. సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య. పరామర్శించారు ఈ సందర్భంగా భీమయ్య ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కడురామ్ నాయక్. రమేష్ నాయక్ .తదితరులు ఉన్నారు.

# ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు



















**మహబూబ్ నగర్ బ్యూరో, మేజర్ న్యూస్:** గిరిజన ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను గురువారం మహబూబ్‌నగర్ జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఉదయం గిరిజన యువకులు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సేవాలాల్ చిత్రపాటానికి పూలమాలలు వేసి నివాలలు అర్పించారు. వివిధ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, ఎఐసిసి ప్రత్యేక ఆహ్వానితులు డా॥ చల్లా వంశిచంద్‌రెడ్డి, బిజెపి అగ్ర నాయకులు డికె అరుణ, జితేందర్ రెడ్డి, బిఆర్‌యస్ నాయకుడు శ్రీనివాస్ గౌడ్ గిరిజన సంఘాల నేతలు పాల్గొన్నారు.

***సేవాలాల్ ఆశయాలు సాధించేందుకు కృషి చేయాలి***
***– మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి***

**వనపర్తిటౌన్, మేజర్‌న్యూస్:** సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలు సాధించేందుకు గిరిజనులు కృషి చేయాలని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. సేవాలాల్ మహారాజు జయంతి సందర్భంగా గిరిజన సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటిశ్రీధర్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, పరంజ్యోతి కౌన్సిలర్స్ లక్ష్మినారాయణ, బండారు కృష్ణ, పుట్టపాకాల మహేష్, కంచె రవి, పాకనాటి కృష్ణ,నక్క రాములు, జంపన్న, బాషా నాయక్, నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి ,ఉంగ్లం తిరుమల్, ఎల్ఐసి కృష్ణ, స్టార్ రహీమ్, శరవంద, గోపాల్ యాదవ్, వినోద్, సేవా సమితి నాయకులు చందూ నాయక్, జాత్రు నాయక్, చంద్రశేఖర్ నాయక్, శంకర్ నాయక్ పాల్గొన్నారు.

***జయంతి వేడుకల్లో పాల్గొన్న కుంభం శివకుమార్ రెడ్డి***

**కోయిలకొండ మేజర్ న్యూస్:** గిరిజనుల ఆరాధ్య దేవుడు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని కాంగ్రెస్ పార్టీ నారాయణపేట ఇంచార్జ్ కుంభం శివకుమార్ రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఉన్న శ్రీ సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా శ్రీరామకొండ సమీపంలో సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ నారాయణపేట ఇన్చార్జ్ కు0భం శివకుమార్ రెడ్డి హాజరై మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలిపారు. కోయిల్‌కొండలో నూతనంగా నిర్మించనున్న సేవాలాల్ మహారాజ్ దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జీ.రవి, గిరిజన నాయకులు (వింజమూరు మాజీ సర్పంచ్)రాజునాయక్, గోపాల్ నాయక్, తౌరియ నాయక్, రవి నాయక్, సందీప్, రాము నాయక్, విటల్ నాయక్, యాదవ్ కుమార్, గౌస్ ,రామస్వామి ,సత్యపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, పొట్టి రవి, భాస్కర్ నాయక్, రాముల నాయక్, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**లింగాల ,మేజర్ న్యూస్:** సద్గురు సంత్ సేవలాల్ మహారాజ్ బంజారా జాతికి చేసిన సేవలు చిరస్మరణీయమని బంజారా నాయకులు అన్నారు. బంజారుల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి వేడుకలను గురువారం లింగాల మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. సే నవలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బంజార నాయకులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ ,శంకర్ రాథోడ్,బాలాజీ, రాజు, దేవేందర్, శంకర్ నాయక్, రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

***దేశం గర్వించదగ్గ గొప్ప ఆధ్యాత్మికవేత్త శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ – జడ్పీ ఛైర్పర్సన్ సరిత***

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్ :** బంజారా జాతిని చీకటి నుంచి వెలుగులోకి తీసుకొచ్చిన ఒక విప్లవ చైతన్య మూర్తి, గిరిజనులకు ఆదర్శప్రాయుడు సద్గురు దేశం గర్వించదగ్గ గొప్ప ఆధ్యాత్మికవేత్త శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని జడ్పీ చైర్మన్ సరిత అన్నారు. గురువారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాల సందర్భంగా భోగి బండార్ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ పాల్గొన్నారు. ఆర్.డి.ఓ చంద్రకళ , గిరిజన ఉద్యోగ ఉపాధ్యాయులు, వివిధ తండాల ప్రజలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

***సంత్ సేవాలాల్ మహారాజ్ ఆదర్శపురుషుడు***
***– వీసీ ప్రొ లక్ష్మి కాంత్ రాథోడ్***

మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్: పాలమూరు యూనివర్సిటీ పరిపాలన భవనం లో సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ఉపకులపతి లక్ష్మి కాంత్ హాజరై, నివాళులు అర్పించి సేవాలాల్ మహారాజ్ బంజారా లకే కాదు యావత్తు ప్రపంచానికి అహింస, మద్యపాన నిషేధం మానుకోవాలని జాగృతం చేశారని, హిందూ ధర్మాన్ని ఆచరించి, హిందూ దర్మం యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పారని, ఆయన బోధనలు విశ్వ జనీతం అని, గొప్ప ఆదర్శప్రాయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీటు వీసీ డా మధుసూదన్ రెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ రవీందర్, డా పుష్పలత, సూర్య, భరత్ తదితరులు పాల్గొన్నారు.

***బంజారాల ఉన్నతి కోసం కృషి చేసిన మహనీయుడు***
***ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి***

**తిమ్మాజిపేట, మేజర్‌న్యూస్:** బంజారాల ఉన్నతి కోసం కృషి చేసిన మహనీయుడు సంతు సేవాలాల్ అని ఎమ్మెల్సీ కూచుకున్న దామోదర్ రెడ్డి అన్నారు తిమ్మాజిపేట మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన సంతు సేవాలాల్ జయంతి ఉత్సవాలలో పాల్గొని మాట్లాడారు మారుమూల ప్రాంతంలోని తాండాలో జన్మించి తమను హింస పెడుతున్న బ్రిటిష్ వారితో పోరాడి జాతి పునర్నిర్మాణానికి చేసిన కృషి మరువలేనిది అన్నారు పుట్టుకతోడని జ్ఞాని అయిన సేవాలాల్ చిన్నతనంలోని సకల విద్యలు అభ్యసించారన్నారు తండాలలో నెలకొన్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా జీవించారని ఆయన సేవలను కొనియాడారు అదేవిధంగా లక్ష్మణ్ నాయక్ తండాలోనూ సేవాలాల్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం నుండి డప్పు మేళాలతో తుపాసులు పేల్చుతూ గిరిజన మహిళలు ప్రత్యేక ఆకర్షణ తో నృత్యాలు చేస్తూ పెద్ద ఎత్తున ఊరేగించారు ఈ కార్యక్రమం లో ఎంపీపీ రవీందర్ రెడ్డి ఎంపీటీసీ లీలావతి, మాజీ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్, నాయకులు మల్లయ్య గౌడ్, గిరిజన నాయకులు హుస్సేని, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

***రాజునాయక్‌తండాలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు***

**కోయిలకొండ మేజర్ న్యూస్:** శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా మండలంలో ఉన్న రాజు నాయక్ తండాలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు గిరిజన నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ,గిరిజన నాయకులు రాము నాయక్ మాట్లాడుతూ, సేవాలాల్ మహారాజ్ గిరిజనుల కోసం అందించిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. గిరిజనుల ఆరాధ్య దేవుడు సంత్ సేవాలాల్ మహారాజని ఆయన తెలియజేశారు. అదేవిధంగా సంత్ సేవాలాల్ మహారాజ్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కష్టపడి చదివితే విద్యార్థులకు మంచి భవిష్యత్తు : డీఈవో గోవిందరాజులు



**గోపాలపేట మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు గురువారం నాడు అకస్మాత్తుగా తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి స్కూల్‌కు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు ప్రభుత్వం ప్రతిరోజు విద్యార్థికి ఉదయం రాగి జావా మధ్యాహ్న భోజనం సాయంత్రం స్పెషల్ క్లాస్ లకు స్నాక్స్ రూపంలో ప్రతి ఉన్నత పాఠశాల ఐదు సంవత్సరాలలో ప్రతి విద్యార్థికి మూడు లక్షల రూపాయలు ఖర్చు పెడుతుందని అది బూడిదలు పోసిన పన్నీరు లాకాకుండా కష్టపడి చదవాలని కీలకమైన సమయం అని సమయమును వృధా చేయకుండా ప్రతిరోజు ప్రతి సబ్జెక్టును టైం టేబుల్ ఏర్పరచుకొని ప్రతి సబ్జెక్టును అర్థమయ్యే విధంగా క్షుణ్ణంగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు పదో తరగతి విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయులను పిలిపించి వారితో తరగతులు ఏ విధంగా ఉన్నాయి అదేవిధంగా స్పెషల్ క్లాసులు ఏ విధంగా జరుగుతున్నాయి విద్యార్థులు ఎంతవరకు ఉపయోగించుకుంటారు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్‌ఎం శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులు హమీద్ సి ఆర్ పి జి చంద్రశేఖర్ తదితరులున్నారు.

## నేడు ఆటో డ్రైవర్స్.బంద్



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వము.మోటార్ వెహికల్ చట్టం ప్రవేశపెట్టనున్న.ఎక్కడైనా యాక్సిడెంట్ జరుగుతే 10 లక్షల రూపాయలు జరిమానా.అలాగే డ్రైవర్ కి జైలు శిక్ష.ఉంటుంది అని చెప్తున్నారు.ఈ యొక్క చట్టాన్ని రద్దు చేయాలని. రాష్ట్ర ఆటో యూనియన్ల పిలుపుమేరకు నేడు దేవరకద్ర మండల్ ఆటో యూనియన్ అధ్యక్షులు రాము ఆటో డ్రైవర్లకు గురువారం నాడు ప్రతి ఒక్కరికి తెలుపడం జరుగుతుందని.వారు అన్నారు. అలాగే స్టేట్ గవర్నమెంట్ టీఎస్, కాంగ్రెస్ ప్రభుత్వము.. ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం.. ఉన్నందువలన మా యొక్క ఆటో డ్రైవర్ల బతుకులు రోడ్డున పడ్డాయి.అని.కాంగ్రెస్ గవర్నమెంట్.. సంవత్సరానికి 12 వేల రూపాయలు ఆటో డ్రైవర్ కి ఇస్తామని చెబుతున్నారు.కానీ అవి సరిపోవు.అని.నెలకు 15000 రూపాయలు ప్రతి ఆటో డ్రైవర్ కుటుంబానికి ఇవ్వాలని అకస్మాత్తుగా. యాక్సిడెంట్. లో డ్రైవర్ చనిపోతే.. ప్రభుత్వం నుంచి ఇన్సూరెన్స్ ద్వారా 10 లక్షల రూపాయలు.. ఆర్థిక సహాయం చేయాలని. మా యొక్క డిమాండ్లు తెలుపుతున్నామని కావున నేడు ఆటో డ్రైవర్ల బందు పిలుపునిస్తూ ప్రతి ఒక్కరు డ్రైవర్లు బందుకు సహకరించాలని వారు తెలిపారు.

## కేతేపల్లిలో పాఠశాలలను సందర్శించిన ఎంఈఓ



**పానగల్ (మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కేతేపల్లి ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను గురువారం మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ సాధారణ తనిఖీలలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఇరు పాఠశాలలో తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల విద్యా సామర్థ్యాలను తెలుసుకున్నారు, పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశమై పలు సూచనలు చేశారు, అనంతరం విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఆయన విద్యార్థులకు ప్రతిరోజు నాణ్యతతో రుచికరంగా మధ్యాహ్నం భోజనాన్ని అందించాలని అందుకోసం ఉపాధ్యాయులు పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఎంఈఓ వెంట పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రవికుమార్ శివకుమార్ సిఆర్పి గోవిందు తదితరులు ఉన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలకు ఇవియంల పంపిణీ, ఓట్ల లెక్కింపుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలి

### - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు ఇవియం ల పంపిణీలతో పాటు ఓట్ల లెక్కింపుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి చిట్యాల వద్ద ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాములను పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికలకు వనపర్తి ఇవియంల పంపిణీ తో పాటు వనపర్తి, గద్వాల, అలంపూర్ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు సైతం ఇక్కడే నిర్వహించడం జరుగుతుందన్నారు. అందుకు అనుగుణంగా గోదాంలలో స్ట్రాంగ్ రూమ్, లెక్కింపు కు 20–24 టేబుల్ ఏర్పాటు చేసేవిధంగా పకడ్బందీగా ఏర్పాట్లు చేసి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రోడ్లు, భవనాల అధికారులకు ఆదేశించారు. మీడియా కేంద్రంతో పాటు పోలీస్, సెక్యూరిటీకి సంబంధించి తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆర్.అండ్ బి కార్యనిర్వహక ఇంజనీరు దేశ్య నాయక్, సి. సెక్షన్ సూపరింటెండెంట్ రమేష్ రెడ్డి, డి.ఎస్.ఒ. శ్రీనాథ్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నియామక పత్రాలను అందుకోవడానికి బయలుదేరిన అధ్యాపకులు

### - బస్సును ప్రారంభించిన అదనపు కలెక్టర్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా నుండి మహాత్మా జ్యోతిరావు పూలే రెసిడిన్షియల్ కళాశాలలో "అధ్యాపకులుగా ఎంపికైన వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేస్తున సందర్భంగా ఏర్పాటు చేసిన బస్సును జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వం చౌహాన్ జెండా ఊపి ప్రారంభించారు. గురువారం ఉదయం సమీకృత కార్యాలయ ఆవరణలో జిల్లా సంబదిత శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బస్సులో బయలు దేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా నుండి 40 మంది అధ్యాపకులు గా ఎపికయ్యారని, వీరందరికి హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నివకాదుక పత్రాలను అందజేస్తున్నట్లు తెలిపారు. జిల్లా నుండి ఒక ప్రత్యేక బస్సులో 27 మందిని హైదరాబాదుకి తీసుకెళ్తున్నారని మిగతా వారు హైదరాబాదులో ఉన్నందున వారు నేరుగా ఎల్బీ స్టేడియమ్ కు వస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు, శ్వేత ప్రియదర్శిని, మహేష్ బాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## మేధో శక్తికి మరో ప్రయోగం...! - జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మద్దిలేటి



**వనపర్తి విద్యా విభాగం, మేజర్‌న్యూస్:** మన చిన్నతనం నుంచి చదువుతూ వస్తున్న నేపథ్యంలో భాగంగా సైన్స్ కు సంబంధించిన అన్ని అంశాలపైన అధ్యాయనం చేస్తూ ప్రయోగాలు కూడా నిర్వహిస్తున్నాం. అయితే నేటి నుంచి ఆంగ్ల భాషలో నైపుణ్యత పెంపొందించుకోవడం కోసం ప్రయోగం (ప్రాక్టికల్) నిర్వహించబోతున్నాం అని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి మద్దిలేటి గురువారం తన చాంబర్లో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో విద్యార్థులకు ఆంగ్లంపై పూర్తిపట్టు సాధించేందుకు ప్రభుత్వం, ప్రభుత్వేతర రంగాల్లో రాణించేందుకు ఎంత దోహదపడుతుందని, మొదటిసారిగా ఇంటర్మీడియట్ బోర్డు ఆంగ్ల భాష పై ప్రయోగ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లాలో చదువుతున్న ప్రథమ సంవత్సరంలో వివిధ కోర్సుల్లో చదువుతున్న మొత్తం విద్యార్థులు 6576 హాజరు కానునట్లు అలాగే పర్యావరణం విద్య అనే అంశంపై పరీక్షలు రాయనున్నారని తెలిపారు. జనరల్ కోర్సులో చదువుతున్న విద్యార్థులకు ప్రాక్టికల్స్ 20 మార్కులు ఉంటే వ్రాత పరీక్షల్లో 80 మార్కులు మొత్తం 100 మార్కులు, ఒకేషనల్ కోర్సు కు సంబంధించి ప్రాక్టికల్స్ లో 10 మార్కులు ఉంటే రాత పరీక్షలో 40 మార్కులు వస్తే మొత్తం 50 మార్కులు ఉంటాయని, మూడు బ్యాచ్ లుగా ఏర్పాటుచేసి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆంగ్ల భాష ప్రయోగ పరీక్ష కు హాజరు కాని వాళ్లు ఫెయిల్ అయినట్లని, ప్రథమ సంవత్సరం చదువుతున్న ప్రతి ఒక్కరు విధిగా పరీక్ష హాజరుకావాలని ఆయన ఆదేశించారు.

## పరీక్షల భయం దూరం చేయడానికి "టెలీమానస్ -14416 టోల్ ఫ్రీ ద్వారా 24 గం. సేవలు

**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** ఇంటర్ పరీక్షల సందర్భంగా విద్యార్థుల్లో ఉండే ఆందోళన, భయం తదితర మానసిక సమస్యలను దూరం చేసుకోవడానికి "టెలీ మానస్" సేవలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేసారు. సంబంధిత సేవల వివరాలు తెలియజేస్తూ ఎవరైన విద్యార్థులు పరీక్షల సందర్భంగా టెన్షన్ కు గురవుతున్నట్లు తల్లిదండ్రులు గానీ, అధ్యాపకులు గుర్తిస్తే 14416 టోల్ ఫ్రీ సంఖ్యకు డయల్ చేసి భాషను మరియు తెలంగాణ రాష్ట్రాన్ని ఎంచుకోవాలి. తదనంతరం విద్యార్థి, చదువుచున్న విద్యాసంస్థ వివరాలు తెలుపుతూ తమ సమస్యను తెలియజేయాలి. టోల్ ఫ్రీ ద్వారా మానసిక నిపుణులు, కౌన్సిలర్లు 24 గం. సేవలందించడానికి సిద్ధంగా ఉంటారని అన్నారు. విద్యార్థుల్లో ఉండే భయాలను దూరం చేసుకోవడానికి తెలి మెంటల్ హెల్త్ అసిస్టెన్స్ అండ్ నెట్వర్కింగ్ అక్రస్ ద స్టేట్స్ తెలిమానస్ ద్వారా ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## వేరుశనగ క్వింటాలకు గరిష్ట ధర 7008



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్‌యార్డులో గురువారం వేరుశనగ కు గరిష్ట ధర ఏడు వేల ఎనిమిది రూపాయలు, మోడల్ ధర ఆరు వేల రెండు వందల ఎనిమిది రూపాయలు, కనిష్ట ధర నాలువేల తొంబై తొమ్మిది రూపాయల ధర పలికిందని వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి భగవం తు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రెండు వందల నాలుగు మంది రైతులు ఎనిమిది వేల నూట ముప్పై బస్తాలు వేరుశనగ ను మార్కెట్‌కు తేవ డం జరిగిందని, రెండు వేల నాలుగు వందల ముప్పై తొమ్మిది క్వింటాలు వేరు శనగ అయినట్లు కార్యదర్శి భగవంతు పేర్కొన్నారు, అదేవిధంగా నాలుగు క్వింటాల కందులు మార్కెట్ కు రావడం జరిగిందని, గరిష్ట ధర 9369.99, కనిష్ట ధర ధర 9229.99, మోడల్ ధర 9369.99, ధర పలికిందన్నారు, రైతులు తమ పంటనునాణ్యతగా మార్కెట్‌కు తీసుకురావాలన్నారు, రైతులకు త్రాగునీటి వసతికల్పించడం జరిగిందన్నారు, రైతులు ఇబ్బందులు తలెత్తకుండా తగుచర్యలుతీసుకుంటున్నట్లు కార్యదర్శి భగవంతు పేర్కొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : కేటిదొడ్డి, గట్టు, రాజోలి,
మానవపాడు, మల్దకల్, ఇటిక్యాల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు
సంప్రదించాల్సిన నెంబరు
8008622757